ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 15
పేజీలు : 4

గురువారం, ఆగస్టు 07, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## సీపీఐ నేత బొల్లోజు అయోధ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**టి మీడియా, ఆగస్టు 6,ఖమ్మం:**
సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేసిన నాయకుడు అయోధ్య అని ఆయన మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సీపీఐ పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన బొల్లోజు అయోధ్య ప్రజల మదిలో నిలిచిపోయే నాయకుడని నామ అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి తన ప్రగాఢ సానుభూతిని నామ తెలియజేశారు.

# అవినీతి డబ్బు పంపకాల్లో తేడా..

## అడ్డంగా బుక్కైన కానిస్టేబుల్స్

**టి మీడియా, ఆగస్టు 6,తిప్పర్తి:**
అవినీలో పట్టుబడిన డబ్బును పంచుకునే విషయం ఇద్దరు కానిస్టుబుల్స్ గొడవపడి సస్పెండ్ అయిన ఘటన నల్గొండ జిల్లాలో వెలుగు చూసింది. వివారాల్లోకి వెళితే.. నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో ఎండీ వసీమ్, ఉపేందర్‌లు కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే విధుల్లో భాగంగా రోడ్లపై వాహనాల తనిఖీలు చేపట్టి.. సరైన పత్రాలు లేని వాహనాలు, యాక్సిడెంట్లు అయిన వాహనాలను పోలీసులు స్టేషన్‌కు తరలిస్తుంటారు. అలాంటి వాహనాలు.. చాలా ఏళ్ల పాటు అలాగే ఉండి తుప్పుపట్టిపోతూ ఉంటాయి. అయితే తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో తుప్పు పట్టిన వాహనాలను.. కానిస్టేబుల్స్ ఎండీ వసీమ్, ఉపేందర్.. తక్కువ ధరలకు బయటి వ్యక్తులకు విక్రయించేవారు. అలా వచ్చిన సొమ్మును గుట్టుచప్పుడు కాకుండా ఇద్దరూ పంచుకునేవారు.అంతేకాకుండా స్టేషన్ పరిధిలో వచ్చే కేసులను సెటిల్‌మెంట్ చేస్తామంటూ ఇద్దరు కానిస్టేబుళ్లు డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఇటీవల వీరిద్దరూ ఓ బైక్ ను స్థానికంగా మరమ్మత్తులు చేయించి.. దాన్ని మండల పరిధిలోని ఒక వ్యక్తి విక్రయించారు. అయితే బైక్ కొన్ని వ్యక్తి డబ్బు ఇచ్చి బైకును తీసుకెళ్లాడు. పోలీసుల దగ్గర బైక్ ను కొనుగోలు చేసిన వ్యక్తి పూర్తి డబ్బులు చెల్లించలేదు. దీంతో అతడు కలిసినప్పుడు మిగిలిన డబ్బులు చెల్లించాలని కానిస్టేబుల్స్ బలవంతం చేశారు. దీంతో బైక్ రిజిస్ట్రేషన్ పత్రాలు ఇచ్చిన తర్వాత మిగిలిన సొమ్మును ఇస్తానని అతని మొండికేసాడు.అయితే బైక్ విక్రయించగా.. వచ్చిన కొంత సొమ్మును ఇద్దరు పంచుకున్నారు. అయితే పంపకాల్లో ఇద్దరి కానిస్టేబుల్స్ మధ్య తేడా వచ్చింది. కేవలం రూ.500 విషయంలో ఎటూ తేలకపోవడంతో వషీమ్, ఉపేందర్ మధ్య గొడవలు మొదలైంది. మరోవైపు బైక్ ను కొనుగోలు చేసిన వ్యక్తి.. పోలీసు కానిస్టేబుల్స్ వేధింపులపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా వచ్చి మొత్తం గుట్టు రట్టయింది. ఈ ఘటనపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు ఇద్దరిని సస్పెండ్ చేశారు.సీపీఐ నేత బొల్లోజు అయోధ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపంలి



టి మీడియా, ఆగస్టు 6,ఖమ్మం: సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేసిన నాయకుడు అయోధ్య అని ఆయన మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సీపీఐ పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన బొల్లోజు అయోధ్య ప్రజల మదిలో నిలిచిపోయే నాయకుడని నామ అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి తన ప్రగాఢ సానుభూతిని నామ తెలియజేశారు.



# 9న దక్కడ్ కోయిథోర్ పండుం

- **ఆదివాసీ గిరిజన సంఘం**

**టీ మీడియా,ఆగస్టు6,చింతూరు:**
పోలవరం నిర్వాసితుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడి తక్షణమే పునరావాసం కల్పించాలి పరిహారం చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్ డిమాండ్ చేశారు.బుధవారం నాడు కల్లేరు గ్రామంలో ముందస్తు ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జెండాను గ్రామ నాయకుడు రెడ్డి ఆవిష్కరించారు అనంతరం హాజరైన గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని పీసా, 1/70, చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు అంతే కాకుండా ఈ ప్రాంతంలోని ఆదివాసీలు సర్వం కోల్పోతున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని 2029 నాటికి పూర్తి చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటన మీద ప్రకటనలు చేస్తున్నాయి ప్రాజెక్టు నిర్మాణంతో సర్వం కోల్పోతూ సంస్కృతి సంప్రదాయాలను వారసత్వంగా వస్తున్న భూమిని ఈ ప్రాంత ప్రజానీకాన్ని కోల్పోతున్న ఆదివాసీలకు మాత్రం ప్రభుత్వం పునరావాసం కల్పించడంలో పరిహారం చెల్లించడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని అన్నారు 2006లో ప్రారంభమైన ప్రాజెక్టు 20 ఏళ్ల కాలంలో ఎంతమందికి పునరావాసం కల్పించారు భూమికి భూమి ఇచ్చారు, శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు, అంతేకాకుండా ఈనాడు ప్రాంతాల్లో గ్రామ సభలు పెట్టి ఇంటి విలువ ప్రకటన చేస్తున్నారు కానీ భూమికి నష్టపరిహారం కానీ కోల్పోయిన బాధితులకు భూమిని కానీ ఎక్కడ సూచిస్తారు అనేది స్పష్టం లేదు గతంలో పరిహారం ఇచ్చిన భూమికి, ఆరున్నర ఎకరాల మినహాయించిన భూమికి కూడా నేటికీ భూ కేటాయింపులు కానీ నష్టపరిహారంగానే ఇచ్చిన దాఖలాలు కనిపించడం లేదు ఎన్నికల కోసం గత ప్రభుత్వం లక్షన్నర ఇచ్చిన భూములకు ఐదు లక్షలు చెల్లిస్తామని ప్రకటన చేశారు కానీ ఆచరణ మాత్రం గాలికి వదిలేసా ఈనాడు ఉన్నటువంటి ప్రభుత్వం పోలవరం నిర్వాసితులకు పరిహారం ఇస్తామని ప్రకటనలు మాత్రమే ఉంది గాని ఏడాది నరకాలంలో ఎక్కడ అమలు కనిపించడం లేదని కాదని తక్షణమే నిర్వాసితుల సమస్యపై సమగ్రమైన విధివిధానాల రూపొందించి పని చేయాలని ఈ సందర్భంగా అన్నారు ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీని అమలు చేయాలని ఈ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కోయితోర్ పండుం దక్కడ్ కూనవరం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అత్యధిక ప్రజానీకం ఈ కార్యక్రమంలో పాల్గొని సంస్కృతి సంప్రదాయాల ప్రదర్శనను తిలకించి ఈ కార్యక్రమానికి మద్దతు తెలియజేయాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కారం సుబ్బారావు, సోడి చిన్నమ్మి, సోడే కమలమ్మ, కారం శ్రీరాములు,పోడియం బుచ్చమ్మ, కుంజా మార్కమ్మ, పాండా జోగమ్మ, జోడీ బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- **అంగన్వాడి కేంద్రం, పాఠశాల**

**ఆరోగ్య కేంద్రాన్నిసందర్శన**

**టీ మీడియా ,ఆగస్టు 6 ,ములకలపల్లి** మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి



స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని,



గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది

మిగతా 3లో

## పంచాయతీ కార్యదర్శుల సస్పెండ్

### ఎంపీఓకు షోకాజ్ నోటీస్

**టీ మీడియా ,ఆగస్టు 6 , బోనకల్లు :**
ఫేక్ అటెండెన్స్‌కు పాల్పడిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సస్పెండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. అలాగే కార్యదర్శుల పనితీరును పర్యవేక్షించని ఎంపీఓకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం తూటికుంట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి బక్క సురేశ్, ఆళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లాది శ్రీనివాస్‌రావు డైలీ శానిటేషన్ రిపోర్ట్ (డీఎస్ఆర్ ) యాప్‌లో ముఖ హాజరును తప్పుగా చూపించి ఉన్నతాధికారులకు పట్టుబడ్డారు. జూలై నెల పూర్తిగా ఫేక్ అటెండెన్స్ అప్‌లోడ్ చేశారు. దీన్ని ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో కలెక్టర్ చర్యలకు ఉపక్రమిస్తూ ఇద్దరు కార్యదర్శులను సస్పెండ్, ఎంపీఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రీకి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

# కూలీలకు అందని ప్రభుత్వ సాయం

**ప్రతి కూలీకి ప్రభుత్వం భీమా చెల్లించాలి**

**వ్యవసాయకార్మిక సంఘం**

**టీ మీడియా, ఆగస్టు 06, సింగరేణి (కారేపల్లి) :**

వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం సాయం అందటం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం కారేపల్లి పెద్దమ్మగడ్డలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎంతో కీలక పాత్ర పోషించే వ్యవసాయ కూలీల పట్ల పాలకులు వివక్షత చూపుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో కూలీలకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కార్యరూపం దాల్చలేదన్నారు. కూలీలకు రూ.12వేలు, ప్రతి మహిళకు రూ.2500 పథకాలపై ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. ప్రమాదంలో గాయపడిన, మృతి చెందిన కూలీలకు పరిహారం రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. కూలీకు భీమా పైకాన్ని ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న కూలి రెట్లు పెరగటం లేదన్నారు. కూలి రెట్లు పెంచండి అంటే నేరంగా భావిస్తున్నారన్నారు. కూలీ రెట్ల పెంపుకోసం ఐక్యంగా పోరాడాలన్నారు. అనంతరం కారేపల్లిలో వ్యవసాయకార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాసిన్ని నాగేశ్వరరావు, తురక రాంబాబు, తాళ్లూరి చంద్రకళ, దిండు ఈశ్వరమ్మ, ఇదిగాని గోపమ్మ, గంగరబోయిన జానకమ్మ, తోకల పద్మ, మేకల రమేష్, తురక కోటయ్య, రవి, వెంకటమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.





## చోరీ కేసులో దొంగ అరెస్ట్, సొత్తు రికవరీ

**టీ మీడియా ,ఆగస్టు 6 ,పాలేరు ప్రతినిధి:**

తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో మే 23 న పగిళ్ల రామకృష్ణ ఇంట్లో దొంగతనం జరిగి బంగారం, వెండి వస్తువులు బంగారపు నెక్లెస్ -1, ఉంగరాలు -2, చెవిదిద్దులు -2, మాటీలు -2, ఒక జత వెండి పట్టీలు, వెండి మొలత్రాడు -1సుమారుగా లక్ష రూపాయల విలువ గల బంగారు, వెండి వస్తువులు దొంగిలించబడినవి. అట్టి నేరానికి పాల్పడిన డోర్నకల్ మండలానికి చెందిన మహిళను పట్టుకొని విచారించగా, తనే చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో ఆమె వద్ద నుండి బంగారం, వెండి వస్తువులు రికవరీ చేయడం జరిగింది. ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్టు నందు హాజరుపరచడమైనది.



## సీతారాంపురంలో చేతిపంపులకు మరమ్మతులు

**టీ మీడియా,ఆగస్టు6,సింగరేణి(కారేపల్లి):**

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో బుధవారం మండల బోర్ మెకానిక్ మోహన్ ఆధ్వర్యంలో చేతిపంపులకు మరమ్మతులు చేపట్టారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో ఇటీవల మరమ్మతులు చెయ్యని చేతిపంపులకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మోహన్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా వాంకుడోత్ మోహన్ మాట్లాడుతూ తమకు గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి రావలసిన వేతనాలు అందడం లేదని, ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చేందుకు వేతనాలు రాకున్నా పనులు చేస్తున్నట్లు తెలిపారు.



## ఆదివాసీ దినోత్సవాన్ని సెలవుగా ప్రకటించాలి

**అధికారులకు విన్నవించిన తుడుందెబ్బ**

**టీ మీడియా,ఆగస్టు6, సింగరేణి (కారేపల్లి) :**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగష్టు 9న ఆదివాసీ ఉద్యోగలకు సెలవు దినంగా ప్రకటించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ) అధికారులకు వినతిపత్రాలు అందజేసింది. వివిధ విభాగాలలో పని చేస్తున్న ఆదివాసీ ఉద్యోగులకు సెలవు ఇవ్వటం ద్వారా ఆదివాసీ దినోత్సవం జరుపుకోవటానికి అవకాశం కల్పించాలని వినతిలో కోరారు. ఈసందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తి రాంప్రసాద్‌లు మాట్లాడుతూ ఆదివాసీలు హక్కులు కోల్పోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలు ఐక్యంగా హక్కుల కోసం కోమరం భీం స్పూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని 9వ తేదిన కారేపల్లిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి ఈసం భాస్కర్, మాజీ సర్పంచ్‌లు కుర్సం సత్యనారాయణ, బిజ్జా రాము, నాయకులు కుర్సం నాగేశ్వరరావు, పెనక శ్రీనివాసరావు, కుర్సం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## చదువు ప్రాముఖ్యత తెలుసుకోవాలి

**-ఓపెన్ ఇంటర్, టెన్త్ జిల్లా కో ఆర్డినేటర్ పాపారావు**

**టీ మీడియా, ఆగస్టు 6 ,కామేపల్లి :**

అందరూ చదువు యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాలని చదువులు మధ్యలో మానేసిన వారు తిరిగి ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ ద్వారా తమ చదువులు కొనసాగించాలని ఓపెన్ టెన్త్, ఇంటర్ జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు పిలుపునిచ్చారు.కామేపల్లి మండల కేంద్రం లో బుధవారం జరిగిన స్వాతి గ్రామ సమాఖ్య పరిధిలో గల స్వయం సహాయక సంఘ సభ్యుల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా చదువు మధ్యలో మానేసిన వారు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ఓపెన్ టెన్త్, ఇంటర్ ఇంటి వద్ద ఉండి చదువుకోవచ్చునని వెల్లడించారు. ప్రభుత్వం అందరికీ విద్యను అందించాలనే లక్ష్యంతో ఉందని అన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏపిఎం ఎం వెంకట రామారావు సి.సి పంబ శ్రీనివాసరావు, స్వాతి గ్రామ సమాఖ్య స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారికి మరమ్మతులు

**కోరుతూ 8న సిపిఎం పాదయాత్ర**

**టీ మీడియా ఆగస్టు 6 కామేపల్లి :**

మండలంలోని ఏన్కూర్ టు ముచ్చర్ల ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఈనెల 8వ తేదీన సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో లాల్య తండ నుండి పాదయాత్ర చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ నాయకులు దుగ్గి కృష్ణ విలేకరులకు తెలిపారు. ఈ రహదారిని బుధవారం సిపిఎం బృందం పరిశీలించింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాల్య తండా నుండి ముచ్చర్ల క్రాస్ రోడ్డు వరకు ఆర్ అండ్ బి రోడ్డు ధ్వంసమై చాలా రోజులు గడుస్తుందని ఈ రోడ్లో అనేక యాక్సిడెంట్లు అవుతున్నాయని ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అయినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. గతంలో తక్షణమే మరమ్మతులు చేయాలని కోరుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించామనిఅయినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. అందుకే తమ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించేఈపాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల కార్యదర్శి అంబటి శ్రీనివాస రెడ్డి, మండల నాయకులు బాదావత్ శ్రీనివాస్, అడపా ఉపేందర్, వరికోళ్ల లక్ష్మీనారాయణ, ఆమంచి అంజయ్య, ప్రసా,ద్ కొరియర్ నర్సిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.





## దేవాదాయ భూములు కు హద్దులు ఏర్పాటు

**టీ మీడియా ఆగస్టు 6 కామేపల్లి :**



మండలంలోని గోవింద్రాల గ్రామంలో బుధవారం ఆంజనేయ స్వామి దేవాలయ భూములు అన్యకాంతం కాకుండా భారీ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు నిర్వహించారు. చేశారు. ఈ భూములకు హద్దులు నిర్ణయించి భూముల వివరాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ బోర్డులు ఏర్పాటు చేసినట్లు దేవదాయ శాఖ ఈవో మండల ఇన్చార్జ్ కే వేణుగోపాల చార్యులు తెలిపారు .ఈ భూముల జోలికి ఎవరు వచ్చినా శిక్షారులవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి, కామేపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజయభాస్కర్, కామేపల్లి, కారేపల్లి ఎస్సైలు బి సాయి కుమార్, గోపి,నవిత, ఏ ఎస్ ఐ లు వెంకటరత్నం రాజకుమారి దేవాదాయ శాఖ బాధ్యులు తోటకూరి వెంకటేశ్వర్లు, డి శ్రీనివాసరావు, పి మోహనకృష్ణ, పి సాయి లలిత్, కే సత్యం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్

**జయశంకర్ సార్ 91వ జయంతి వేడుకలు**

**టి మీడియా, ఆగస్టు 6,భద్రాచలం:**

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91వ జయంతి ని పురస్కరించుకొని భద్రాచల పట్టణంలోని అనుగోజు ఫర్నిచర్ యు పి వి సి వర్క్ షాప్ నందు జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి సామాన్యుల నుంచి మేధావులు దాకా ఆలోచింపజేసే విధంగా వారి ఆలోచనలని పదునుపెట్టి తెలంగాణ సాధనలో విశేష కృషి చేసినటువంటి జయశంకర్ సార్ చిరస్మరణీయులనీ వారి ఆశయ సాధనకి అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, ఉపాధ్యక్షులు జి భరత్ కుమార్ కోశాధికారి విక్రమ్, కార్పెంటర్ సంఘం అధ్యక్షులు ఏ మధు, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అధ్యక్షులు అనుగోజు నాగభూషణం, కార్యదర్శి మొగుడ హరినాథ్, కోశాధికారి నాగేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంగం సభ్యుడు ఏ చలపతి, బొద్దోజు శ్రీను తాళబత్తుల అనిల్ అరటికట్ల రాము, కడార్ల రామ్మోహన్ ఇల్లా సత్యనారాయణ, ఎస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## పశువైద్యులు అప్రమత్తంగా ఉండాలి

### -ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**టీ మీడియా,ఆగస్టు6, ఖమ్మం:**మూగజీవాలకు వైద్యులు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాలని, పశు వైద్యానికి అవసరమయ్యే మందుల కొరత రానివ్వకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం ఖమ్మం బైపాస్ రోడ్ రాపర్తినగర్ లోని ప్రభుత్వ జిల్లా పశు వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పశు వైద్యశాలలో ఉన్నటువంటి మందులు, స్కానింగ్ రూం, శస్త్రచికిత్సల థియోటర్, ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి.. వర్షాలు పడుతున్నందున మూగజీవాలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సరైన వైద్యం అందించాలని తెలిపారు. పశు వైద్యానికి అవసరమైన మందుల కొరత రాకుండా, ఉన్నటువంటి మందులను సక్రమంగా వినియోగించుకోవాలని ఆదేశించారు.పశువైద్యులు నూతన వైద్య సేవలతో కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు అభివృద్ధికి కృషి చేయవలసిందిగా ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పశువుల ఆరోగ్యాలను సంరక్షించాలని అన్నారు. పశువైద్యశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. వి. శ్రీనివాసరావు, సీనియర్ వైద్యులు డా. కె. కిషోర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## సన్మానించిన బొడ్డుగూడెం గ్రామస్తుల

**టీ మీడియా,ఆగస్టు6,చింతూరు:**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం ఏ డుగురాళ్లపల్లి పంచాయతీకి చెందిన బొడ్డుగూడెం అనే గ్రామానికి ఇదివరకు ఏ నెట్వర్క్ లేక తీవ్ర ఇబ్బందులు పడేవారు అయితే కొన్నాళ్ల క్రితం ప్రైవేట్ నెట్వర్క్ వాళ్లు టవర్ వేయగా కొన్ని అనివార్య కారణాలవల్ల ఆ టవర్ ను కూడా నిలిపివేశారు. తర్వాత బొడ్డుగూడెంలో బిఎస్ఎన్ఎల్ 4%స్త్ర% టవర్ ని ఏర్పాటుచేసి నప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలవల్ల టవర్ నిర్మించిన ఆరు నెలల వరకు నెట్వర్క్ రాలేదు.గ్రామస్తులు సిగ్నల్ లేక వైద్య సదుపాయం కోసం అంబులెన్సులను సంప్రదించే సదుపాయం లేక బందువులకు ముఖ్యమైన సమాచారం అందించలేక తీవ్ర అవస్తులు పడుతున్నమని సంబంధిత అధికారులకు లేఖ ద్వారా ఫిర్యాదు చేస్తే చింతూరు బిఎస్ఎన్ఎల్ ఓ అండ్ ఎమ్ ఇంజనీర్ కాశి అతని టీం కలిసి నెట్వర్క్ రావడానికి కృషి చేయగా బొడ్డుగూడెం గ్రామంలో నెట్వర్క్ రావడంతో గ్రామస్తులు ఆనందంతో బొడ్డుగూడెం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసుకొని ముందుగా బిఎస్ఎన్ఎల్ జేటివో రవికి సమాచారమిచ్చి బిఎస్ఎన్ఎల్ ఓ అండ్ ఎమ్ ఇంజనీర్ కాశి ని మరియు బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్ టీం టెక్నీషియన్స్ దుర్గ, రాము, పోసి సన్మానంచేసి ఇంజనీర్ కాశి గురించి గ్రామస్తులు మాట్లాడుతూ ఇంజనీర్ వారు ఎప్పుడు ఫోన్ చేసిన స్పందించి మా సమస్యలను పరిష్కరిస్తారని కొద్దీ రోజులు క్రితం టవర్ కేర్ టెకర్ విషయంలో స్థానికులను నియమించి గిరిజనలమైన మాకు సహాయంగా ఉంటున్నారని వారికి పత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏడుగురాళ్లపల్లి పంచాయతీ కార్యదర్శితో పాటు ఉయిక బ్రహ్మయ్య, రవ్వ.జోగారావు, వెట్టి జోగయ్య, కణితి. శేఖర్, కణితి శివాజీ గ్రామ పెద్దలు మరియు సరియం చైతన్య, మడివి ప్రవీణ్, రవ్వ కోటేష్, మడివిరాజేష్,మీడియంసుధీర్(యూత్సలహాదారులు ) మరియు బొడ్డుగూడెం యూత్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ కు స్థలం కేటాయించాలి

### - వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

**టి మీడియా, ఆగస్టు 6, పినపాక ప్రతినిధి:** బూర్గంపాడు మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐఏఎస్ కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి, కుందూరుశ్రీనివాసరెడ్డి,రెడెం రవీందర్ రెడ్డి,రెడెం కోటి రెడ్డి,పిల్లలమర్రి సుధాకర్, తదితరులు ఉన్నారు.

# ఫంక్షన్ హాల్ కు స్థలం కేటాయించాలి

### - వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

**టి మీడియా, ఆగస్టు 6, పినపాక ప్రతినిధి:**

బూర్గంపాడు మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు భద్రాచలంసబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐఏఎస్ కు వినతిపత్రం అందజేశారు. అందులోస్థానిక ఐటీసీ పి యస్ పీ డి సంస్థ వారు రెండు కోట్ల రూపాయలు వెచ్చించి ఫంక్షన్ హాల్ నిర్మాణము చేపట్టుటకు సిద్ధంగా ఉన్నారనని, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామములో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఊరచెరువు ప్రాంతంలో శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఎదుర్కోలు మంటపం మరియు ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి మధ్యలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాన్ని ఫంక్షన్ హాల్ కు కేటాయించాలని కోరుతూ గ్రామ పెద్దలు బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలోయువకులు విజ్ఞప్తి చేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా ఫంక్షన్ హాల్ లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించడానికి సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారనని, ఫంక్షన్ హాల్ అందుబాటులో ఉంటే గ్రామాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ఇది గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి, కుందూరుశ్రీనివాసరెడ్డి,రెడెం రవీందర్ రెడ్డి,రెడెం కోటి రెడ్డి,పిల్లలమర్రి సుధాకర్, సమర సింహా రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు.న్నారు



# స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్

**టీ మీడియా,ఆగస్టు6,ఖమ్మం:**స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక నూతన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్యతో కలిసి పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించడం జరిగింది.గత ఐదు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జ్యూట్ బ్యాగులను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు అందిస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా వందలాది జ్యూట్ బ్యాగులను పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేయించి, బుధవారం కలెక్టర్ అనుదీప్ తో ఆవిష్కరించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు.ప్లాస్టిక్



బ్యాగులతో పర్యావరణానికి, భూమాతకు తీవ్రంగా నష్టం కలుగుతుందని, తద్వారా ప్రజలందరికీ అనారోగ్యం కలుగుతున్నందువల్ల ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మా పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా జ్యూట్ బ్యాగులను తయారు



చేయించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఆవిష్కరించడానికి బాధ్యతతో కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించాలని, వాడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గొత్తికోయ గుంపులో తల్లిపాల వారోత్సవాలు



**టి మీడియా, ఆగస్టు 6,పినపాక ప్రతినిధి:**అశ్వాపురం మండల పరిధిలోని మల్లెల మడుగు పంచాయితీ, గొత్తికోయ గుంపు అంగన్ వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీలోని నలుగురు అంగన్ వాడి టీచర్లు హాజరయ్యారు.శిశువు పుట్టిన దగ్గర నుండి రెండేళ్ల వయసు వచ్చేవరకు తల్లిపాలు పట్టించాలని, తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగుదలకు ఉపయోగపడతాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు రెడ్డి అరుణ, ఈసంపల్లి నాగమణి, బండారి సాహితి, దీప్తి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## తిర్లాపురంలో సింగరేణి వైద్య శిబిరం



**టి మీడియా, ఆగస్టు 6, పినపాక ప్రతినిధి:**

సింగరేణి సేవా సమితి, వైద్య విభాగం ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు మండలంలోని తిర్లాపురంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 170 మంది గ్రామ ప్రజలకు, వృద్ధులకు, విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు నయం చేసే బిపి, షుగర్ టాబ్లెట్లను వృద్ధులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్యులు డాక్టర్ ఇన్నయ్య, ఏరియా హాస్పిటల్ సిబ్బంది రూప, సౌజన్య, సేవా సమితి కోఆర్డినేటర్ మారేశ్వర రావు, రాము, రవి పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో మునగ ప్లాంటేషన్



**టి మీడియా, ఆగస్టు 6, పినపాక ప్రతినిధి.**

:అశ్వాపురం మండల పరిధి లోని గొందిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో గొందిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మునగ ప్లాంటేషన్ కార్యక్రమానికి ఎంపీఓ ముత్యాలరావు హాజరై మొక్కలను నాటారు. ఆశ్రమ పాఠశాల ఆవరణలో 80 మునగ, 40 సీతాఫలం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ,మునగ మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని, మునగ కాయలు, ఆకులు, పువ్వులలో పోషకాలు అధికంగా ఉంటాయని ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ చందు, పంచాయతీ కార్యదర్శి మధు, ఏఎన్ఎం ప్రమీల, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు.రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు.మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు,ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్లు కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.